# సమన్వయంతో పని చేయాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, డిసెంబర్ 19 : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితారాములు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిని సహించేది లేదన్నారు. గ్రామాల్లోని ప్రజలకు ముఖ్యంగా మంచినీరు, తాగునీరు, విద్యుత్, వైద్యం, విద్య అందించడం అందరి బాధ్యత అన్నారు. ప్రభుత్వ దవాఖానకు అదనపు డాక్టర్‌ను రప్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. కలెక్టర్‌తో మాట్లాడి కస్తూర్బా బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాలకు ఆదేశించారు. అలాగే సర్పంచులకు రావాల్సి బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కోరారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులతో మమేకమై సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, తాసీల్దార్ యాదగిరిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, ఎంపీటీసీలు మడ్డి నాగలక్ష్మి, కృష్ణమూర్తి, వంటల కృష్ణ, ఎలైజర్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నల్లు రామ్‌చంద్రారెడ్డి, గుజ్జ పూలమ్మ, యాకూనాయక్, వీరోజి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మోత్కూరులో అమరుల స్మారక భవన నిర్మాణానికి కృషి

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ ఉద్యమ అమరుల స్మారక భవనం నిర్మాణానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. మంగళవారం తన స్వగ్రామం ధర్మారంలో స్థానిక మీడియా ప్రతినిధులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనకు విద్యా బుద్ధులు నేర్పి, రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడిన మోత్కూరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మోత్కూరు–గుండాల బిక్కేరు వాగుపై ఇరుకుగా ఉన్న వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మిస్తామని చెప్పారు. పరిసర మండలాలతో కలిపి మోత్కూరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.



కుటుంబ సభ్యులతో మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# కనుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ

- కుటుంబ సమేతంగా పూజలు చేసిన ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 19 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అయ్యప్ప శరణుగోశలతో మార్మోగింది. మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన వందలాది మంది అయ్యప్ప, హనుమాన్, గోవింద, శివ, భవానీ మాలధారుల నడుమ మహా పడిపూజ కనుల పండువగా కొనసాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, ఆయన సతీమణి సునీత, తండ్రిరామచంద్రారెడ్డి, సోదరుడు మహేశ్‌రెడ్డి, కుమారుడు వేమన్‌రెడ్డి, సోదరుడి కుమార్తె భావనరెడ్డి పాల్గొన్నారు. అర్చకుడు సతీశ్‌శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, అష్టాదశ కలశ పూజ, అభిషేకం, మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మాలధారులకు అల్పాహారం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే స్వయంగా వడ్డించి స్వీకరించారు.

# సిబ్బంది సమయ పాలన పాటించకపోతే చర్యలు

- డీఎంహెచ్‌ఓ కోటాచలం

నేరేడుచర్ల, డిసెంబర్ 19 : ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే వైద్యాధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి కోటాచలం అన్నారు. ప్రతి మంగళవారం నేరేడుచర్ల పీహెచ్‌సీలో కొనసాగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆయన అకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆస్పత్రికి వచ్చే వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్య జీవనానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రోగులకు వివరించాలన్నారు. గర్భిణీలు ఐరన్ ఎక్కువగా లభించే ఆకుకూరలు, బెల్లంపట్టి, తాజా పండ్లు తీసుకోవాలన్నారు. రక్తం తక్కువగా ఉంటే వెంటనే దవాఖానకు వచ్చి వైద్యులను సంప్రదించి ఐరన్ మందులు తీసుకోవడంతో పాటు ఇంజక్షన్ తీసుకోవాలని చెప్పారు. అంతకుమందు ఆస్పత్రిలోని వార్డులు, ల్యాబ్, ఫార్మసీ, హోమియో క్లినిక్ గదులను పరిశీలించారు. నిత్యం ఆస్పత్రిని శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి నాగిణి, శృతి, సీహెచ్‌ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, జయమ్మ, యూడీసీ త్రినాథ్, ల్యాబ్ టెక్నీషియన్ జగదీశ్వర్, ఫార్మసిస్ట్ హేమలత, నర్సింగ్ అధికారి రమాదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నేరేడుచర్ల పీహెచ్‌సీలో ప్రసవం అయిన మహిళ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

## యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

- ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ, డిసెంబర్ 19 : 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును విధిగా నమోదు చేసుకోవాలని ఆర్డీఓ చెన్నయ్య సూచించారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో అఖిలపక్షం నాయకులు, నియోజకవర్గ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 6 నుంచి 22 వరకు ఓటరు నమోదు కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు.

## ముక్కోటి ఏకాదశిన ప్రత్యేక పూజలు

- మట్టపల్లి ఆలయ ఈఓ నవీన్

మఠంపల్లి, డిసెంబర్ 19 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఈ 22న శుక్రవారం సాయంత్రం మంగళ వాయిద్యం, వేద మంత్ర పఠనం, శాస్త్రీయ సంగీత కచేరీ, లక్ష్మీనరసింహ నామ సంకీర్తన, శనివారం ప్రాతఃకాలార్చన, స్వామి వారి సుప్రభాతం, ధ్రువస్వామికి అభిషేకం, 5 గంటలకు స్వామి వారి ద్వార దర్శనం, 8 గంటలకు వైకుంఠ ఏకాదశి మహత్యం, ధ్రువ చరిత్ర, స్వామి వారి ఆలయ ప్రవేశం, తీర్థ ప్రసాద వినియోగం, బుర్రకథ తదితర సేవా కార్యక్రమాలను ఆలయ అర్చకులచే శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

## బియ్యం అందజేత

అర్వపల్లి, డిసెంబర్ 19 : మండలంలోని పర్సాయపల్లికి చెందిన కడియం నర్సయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ బొల్లంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు విజయ్‌కుమార్ పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో కోనేటి రంగయ్య, ఖమ్మంపాటి సందీప్ పాల్గొన్నారు.

## అక్రమ లే అవుట్లు ఏర్పాటు చేస్తే చర్యలు

- అదనపు కలెక్టర్ ప్రియాంక



నిబంధనలకు విరుద్ధంగా వేసిన అక్రమ లే అవుట్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

హుజూర్‌నగర్, డిసెంబర్ 19 : అక్రమ లే అవుట్లను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక హెచ్చరించారు. మంగళవారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ లే అవుట్లను ఆమె పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ.. హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల పరిధిలో అక్రమ లే అవుట్లను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, తాసీల్దార్లు నాగార్జునరెడ్డి, కవిత పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ శ్రీరాముడి అక్షింతలు

- ఆర్‌ఎస్‌ఎస్ విభాగ ప్రచారక్ సత్యనారాయణ

నేరేడుచర్ల, డిసెంబర్ 19 : అయోధ్య రామాలయం నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను ప్రతి ఇంటికీ అందిస్తామని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ ప్రచారక్ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం నేరేడుచర్ల అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతల కలశాల ఉరేగింపు సన్నాహక సమావేశంలో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సంచాలక్ అప్పయ్యతో కలిసి మాట్లాడారు. నవంబర్ నెలలో అయోధ్యలో ప్రత్యేక పూజలు చేసిన అక్షింతలు దేశంలోని అన్ని రాష్ర్టాలకు, జిల్లాలకు రాగా ఈ నెల 15న నేరేడుచర్ల పట్టణానికి అందజేసినట్లు తెలిపారు. ఈ అక్షింతల కలశాలను పట్టణంలో ఊరేగించి అనంతరం ప్రతి గృహానికి అక్షింతలు చేరవేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం కరసేవకులు తాళ్లూరి రమేశ్, పారేపల్లి అశోక్, ఉరిమిళ్ల రాంమూర్తిని శాలువాలతో సన్మానించారు. బీజేపీ నాయకులు చల్లా శ్రీలతారెడ్డి, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర్‌రావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రామ్‌మోహన్‌రావు, దూప, దీప నైవేద్యం రాష్ట్ర అధ్యక్షుడు ఫణికుమార్ శర్మ, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆదిరెడ్డి, సీతారామ్‌రెడ్డి పాల్గొన్నారు.

### అయోధ్య రామ మందిరం..

మఠంపల్లి : అయోధ్య రామ మందిరం నుంచి మఠంపల్లి మండల కేంద్రానికి చేరుకున్న అక్షింతలకు మంగళవారం గ్రామస్తులు మంగళ హారతలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా వేణుగోపాల స్వామి ఆలయం వరకు హిందూ సంఘాలు వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్, గ్రామ మహిళలు మేళతాళాలు, సన్నాయి వాయిద్యాలతో గ్రామోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్ సైదులు, హిందూ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, రాధాకృష్ణమూర్తి, కాంతారావు, మన్నెం శేషిరెడ్డి, మట్టారెడ్డి, నాగేశ్వర్‌రావు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో నడిగూడెం గురుకుల విద్యార్థినుల ప్రతిభ

నడిగూడెం, డిసెంబర్ 19 : పెద్దపల్లి జిల్లా నందిమేడారంలో జరిగిన 9వ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. పదో తరగతి విద్యార్థినులు కావేరి, కీర్తన టెన్నికాయిట్‌లో ప్రథమ బహుమతి సాధించారు. అలాగే ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ మీట్‌లో ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు అక్షర, రాజేశ్వరి ఖోఖోకు, కబడ్డీ పోటీలకు కృప, స్మైలీ ఎంపికయ్యారు. విద్యార్థినులను మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి అభినందించారు. పీఈటీలు సుధారాణి, కరిష్మా పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

- యువజన సంఘం అధ్యక్షుడు వెంకన్న

నాగారం, డిసెంబర్ 19 : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కరుణ యువజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఫణిగిరిలో ఈ నెల 23, 24న నిర్వహించే కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని యువజన సంఘం అధ్యక్షుడు వెంకన్న అన్నారు. మంగళశారం పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ విజేతలకు వరుసగా రూ.10,016, రూ.8,016, రూ.6,016, రూ.5,016 నగదు బహుమతితో పాటు షీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న జట్లు ఎంట్రీ ఫీజు రూ.300 చెల్లించి సెల్ 9652180361, 6303591488 నంబర్లకు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

## కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

మేళ్లచెర్వు, డిసెంబర్ 19 : వైష్ణవాలయాల్లో మంగళవారం ధనుర్మాసోత్సవాలు ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా విష్ణు సహస్ర నామ పారాయణం, అభిషేకాలు, కుంకుమార్చన పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్థానిక వేంకటేశ్వర స్వామివారికి సుప్రభాత సేవ, పవళింపు సేవ జరిపారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు , భానుకిరణ్‌శర్మ, వరప్రసాదాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

### వేణుగోపాల స్వామి ఆలయంలో..

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గల రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, కల్మల్‌చెర్వులోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ధనుర్మాసోత్సవాలు కొనసాగాయి. మహిళలు ఆలయాల్లో పూజలు చేశారు.

### చెన్నకేశవస్వామి ఆలయంలో..

చిలుకూరు : చిలుకూరులోని చెన్నకేశవ ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. పూజారి సిరికొండ అనంత కృష్ణమాచార్యులు, మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రవాణాపై కఠిన చర్యలు

- డీఎస్పీ నాగభూషణం

సూర్యాపేట సిటీ, డిసెంబర్ 19 : మాదవ ద్రవ్యాలు రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ నాగభూషణం అన్నారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో గంజాయి బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించి మాట్లాడారు. గంజాయిపై సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని విజ్ఞప్తి చేశారు.



గంజాయి బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్న డీఎస్పీ నాగభూషణం

# నేడు పోచంపల్లికి రాష్ట్రపతి ముర్ము

(మొదటి పేజీ తవాయి)

తయారీ ప్రక్రియ ఉంటుంది. పట్టుగూళ్ల నుంచి పట్టు తీయడం, ఆసు పోయడం, రంగులు అద్దడం, చిటికి తిప్పడం, చీరెలు నేయడం తదితర వాటిని అడిగి తెలుసుకుంటారు. చివరగా బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకుంటారు. ఫంక్షన్ హాల్‌లో సుమారు 400మందికే అనుమతిచ్చారు. కేవలం పాస్‌లు ఉన్నవారినే లోపలికి పంపించనున్నారు. వేదికపై రాష్ట్రపతి ముర్ముతోపాటు గవర్నర్ తమిళిసై, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతోపాటు అధికారులు ఉంటారు. రాష్ట్రపతి ఇక్కడే చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహిస్తారు. పద్మశ్రీ, సంత్‌కబీర్, జాతీయ అవార్డు గ్రహీతలతో మాట్లాడతారు. అంతేకాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన 16మందిని గుర్తించి వారి జాబితాను ఢిల్లీకి పంపించగా, అందులో ఎంపిక చేసిన ఐదు నుంచి పది మంది రాష్ట్రపతితో ముచ్చటిస్తారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది.

### అన్ని ఏర్పాట్లు పూర్తి..

రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గత వారం, పది రోజులుగా అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. సభాస్థలి, మగ్గాల ప్రదర్శన, వీఐవీల రెస్ట్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ఫంక్షన్ హాల్ చుట్టూ షామియానాలతోపాటు బారికేడ్లు ఏర్పాటు చేశారు. వినోబాబావే, రామచంద్రారెడ్డి విగ్రహాలను రంగులతో అలంకరించారు. రాష్ట్రపతి రాక కోసం మూడు ఆర్మీ చాపర్లను వినియోగించనున్నారు. ఇందుకోసం పోలీస్ స్టేషన్ పక్కనే హెలిప్యాడ్ సిద్ధం చేశారు. సోమవారం స్పెషల్ చాపర్ ట్రయల్ రన్ కూడా నిర్వహించింది.

### చేనేత స్టాళ్ల ఏర్పాటు

ఫంక్షన్ హాల్ వద్ద తెలంగాణ చేనేత ఔన్నత్యం ప్రతిబింబించేలా థీమ్ పెవిలియన్ ఏర్పాటు చేయనున్నారు. ఫంక్షన్ హాల్‌లో చేనేతకు సంబంధించిన వివిధ స్టాళ్లు ఏర్పాటు చేశారు. పోచంపల్లి ఇక్కత్, పుట్టపాక తేలియా రుమాళ్లు, ముచ్చపేట, నారాయణపేట, గద్వాల చీరెలు, సిద్దిపేట గొల్లబామ చీరెలతో స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడే చేనేత మగ్గం నేసే విధానం, చీరెల తయారీతోపాటు చరఖాను ప్రదర్శించనున్నారు.



పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు నేస్తున్న చేనేత కార్మికులు

### పకడ్బందీ బందోబస్తులో పోచంపల్లి..

రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పోలీసు బలగాలు పోచంపల్లిలో పటిష్ట బందోబస్తు నిర్వహించాయి. అడుగడుగునా పోలీస్ నిఘా ఉంచాయి. రాష్ట్రపతి పర్యటించే ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. హెలిప్యాడ్ వద్ద బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ప్రత్యేక పోలీస్‌బలగాలు వేదిక వద్ద అనువణువు పరిశీలించాయి. మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేశాయి. ఇప్పటికే సీపీ సుధీర్‌బాబు, డీసీపీ రాజేశ్ చంద్ర ఏర్పాట్లను పరిశీలించారు. ఇక ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# సిల్క్ సిటీ.. మన పోచంపల్లి

(మొదటి పేజీ తవాయి)

మీద నైపుణ్యంగా నేసేవారు. 1970 నుంచి పట్టు చీరెల నేతపై పట్టు సాధించారు. దేశంలో ప్రసిద్ధిచెందిన పదకొండు రకాల చేనేతల్లో పోచంపల్లి ఒకటిగా నిలిచింది. ఇదో ప్రత్యేక శైలి. రెండు దశాబ్దాల కిందటే టై అండ్ డైలో జాగ్రఫికల్ ఇండికేషన్ (జీఐ) గుర్తింపును సాధించింది. మొదటి పేటెంట్‌ను పొందింది. ఫలితంగా చేనేత ఉత్పత్తుల ఎగుమతి పెరిగింది. పోచంపల్లి కార్మికుల ప్రతిభ విశ్వవ్యాప్తం అయ్యింది. ఇక్కడి నేతన్నలు తమ నైపుణ్యంతో పద్మశ్రీ వంటి పురస్కారాలనూ అందుకున్నారు. పోచంపల్లి చేనేతది వందేండ్ల చరిత్ర. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన పోచంపల్లి వస్త్రాలు, డిజైన్ల పట్ల విదేశీ మగువలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. ఒకప్పుడు ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగుల్లోనే పోచంపల్లి వస్త్రాలు తయారయ్యేవి. ఇప్పుడు ఇంద్ర ధనుస్సులోని అన్ని రంగుల్లోనూ నేస్తున్నారు. వీటిలో ఇక్కత్ పట్టు చీరెలకు మహా గిరాకీ. సంప్రదాయానికి కట్టుబడుతూనే, మారుతున్న అభిరుచులకు.. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నేతన్నలు తమ కళకు సమకాలీన నైపుణ్యాన్ని జోడిస్తున్నారు. సుప్రసిద్ధమైన పోచంపల్లి కళాప్రతిభ పోచంపల్లి పొలిమేరలకే పరిమితం కాలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు ప్రాంతాలకు విస్తరించింది. చుట్టూ దాదాపు రెండొందల గ్రామాల్లో అయిదు లక్షల మంది ఈ కళనే ఉపాధిగా ఎంచుకొన్నారు. ఇక్కడ తయారైన వస్త్రాలు అమెరికా, స్విట్జర్లాండ్, సింగపూర్, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఒక్కో చీరె ధర గరిష్ఠంగా యాభై వేల రూపాయల వరకూ ఉంటుంది.

### 1910 నుంచి చిటికీ పరిశ్రమ

చేనేత ఇక్కత్ వస్త్రాల తయారీలో భూదాన్ పోచంపల్లికి ప్రత్యేక స్థానం ఉన్నది. 1910లో అసఫ్జాహీల పాలనలో నవాబ్ సాలార్జంగ్ జాగీర్‌లో ఇక్కడ చిటికీ పరిశ్రమ ఏర్పడింది. 20వ నంబర్ నూలుపై తేలియా రుమాలు మొదట తయారు చేశారు. వ్యాపార నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చే అరబ్బులు వీటిని ఇష్టపడడంతో తర్వాత అరబ్ దేశాలకు ఎగుమతి జరిగాయి. రానురాను కాటన్ వస్త్రాలు చేయడం ప్రారంభించారు. ఆ తర్వాత సిల్క్‌లో కర్నాటి అనంత రాములు పట్టు చీరెలను తయారు చేశారు. తమ చేనేత కళా నైపుణ్యంతో ఇక్కడి కళాకారులు పద్మశ్రీతోపాటు పలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్నారు. పోచంపల్లి మండలానికి చెందిన చిలువేరు రామలింగం, రాపోలు రామలింగం పద్మశ్రీ అవార్డులు పొందారు.

### టూరిజం సెంటర్‌ను పట్టించుకోని పర్యాటక శాఖ

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లిలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రెండు ఎకరాల స్థలంలో రూరల్ టూరిజం సెంటర్‌ను నిర్మించారు. అందులో చేనేత వస్త్రాల తయారీని తెలిపే మగ్గాలు, వస్త్రాలను, గ్రామీణ కళాకారుల తమ ప్రతిభ ప్రదర్శించేలా హంపి థియేటర్‌ను ఏర్పాటు చేశారు. చేనేత వస్త్రాలను విక్రయించేకునే అవకాశం కల్పించారు. అవి ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. పర్యాటకులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడమే ప్రధాన కారణం. రామోజీ ఫిలింసిటీకి వచ్చే టూరిజం బస్సులను భూదాన్ పోచంపల్లి మీదుగా గుట్ట వరకు నడిపించాలని స్థానికులు కోరుతున్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**FLAT FOR SALE**
★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

**CHANGE OF NAME**
I BURUGU JAGADEESHWAR S/O RAMULU (OLD NAME) R/o H.No.2-128, Gummadavally Village, Kondamallepally Mandal, Nalgonda District. Vide Affidavit Dated: 19/12/2023 Sworn Before Notary/ Advocate BACHU VENKATARAMANA CHANGED MY NAME AND FATHER NAME **BURUGU JAGADHISHWAR S/O SRI RAMULU (NEW NAME)**

**WANTED**
★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**కావలెను**
కాంట్రాక్ట్ ఆఫీస్ నందు పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ & రిసెప్షనిస్ట్ కావలెను. సంప్రదించగలరు. సెల్ నెం.7730805327.
NLG-

**WANTED**
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**సేల్ డీడ్ పోయినది**
దొంగరి నాగరాజు, తండ్రి: దొంగరి రామలింగయ్య, ఇ.నెం. 7-1460, బంగారిగడ్డ, మిర్యాలగూడ మం, నల్లగొండ జిల్లా నా యొక్క సేల్ డీడ్ డాక్యుమెంట్ No.123/1991 గల డాక్యుమెంట్ బంగారిగడ్డ నుండి మిర్యాలగూడ బస్టాండ్‌కు వెళ్తుండగా పోయినవి దొరికినవారు సంప్ర.9652416787.
NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638


## నేడు బీఆర్‌ఎస్ నియోజక వర్గ స్థాయి సమావేశం

తిరుమలగిరి/మెత్కూరు, డిసెంబర్ 19: తిరుమలగిరి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో బుధవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్‌ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ శోభన్‌బాబు, మోత్కూరు మండలాధ్యక్షుడు రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తారని వెల్లడించారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## 22న పెన్‌పహాడ్ మండల సమావేశం

పెన్‌పహాడ్, డిసెంబరు 19 : ఈనెల 22న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ మంగళవారం ఒక పకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కోఆప్షన్ సభ్యులతో పాటు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

- మండల ప్రత్యేక అధికారి రాంపతి

పెన్‌పహాడ్, డిసెంబర్ 19 : సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం విహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రాంపతి అన్నారు. మండలంలోని సింగారెడ్డిపాలెం, పెన్‌పహాడ్, అన్నారం బ్రిడ్జి, పొట్లపహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు రకాల రికార్డులను తనిఖీ చేశారు.

# ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

- డీఆర్‌డీఓ పీడీ సుందరి కిరణ్‌కుమార్

మఠంపల్లి, డిసెంబర్ 19 : ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్‌డీఓ పీడీ సుందరి కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సముదాయంలో ఎంపీపీ పార్వతీకొండానాయక్ అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.6,66,26,773 తో ఉపాధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కూలీలకు రూ.4,35,60,381 చెల్లింపులు, మెటీరియల్‌కు రూ.30,66,392, ఫారెస్ట్ పనుల్లో రూ.1,62,286 కూలీలకు చెల్లించగా మెటీరియల్‌కు రూ.1,98,712 చెల్లించినట్లు ఆయన చెప్పారు. పంచాయతీల్లో నిర్వహించిన సర్వే నివేదికను ప్రజా వేదికలో చదివి వినిపించారు. ఎంపీడీఓ జానకిరాములు, హెచ్‌ఆర్ ప్రవీణ్‌కుమార్, అంబుడ్స్‌మెన్ లచ్చిరామ్‌నాయక్, ఎన్‌ఆర్పీ రమేశ్, ఏపీఓ ఉమ, ఎంపీఓ ఆంజనేయులు, ఈసీ సందీప్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ పీడీ సుందరి కిరణ్‌కుమార్

## 'ఆరోగ్య మహిళ'కు విశేష స్పందన

నూతనకల్, డిసెంబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకు వచ్చిన ఆరోగ్య మహిళ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నది. ప్రతి మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారు. మంగళవారం 44 మంది మహిళల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయగా అనుమానం ఉన్న 12 మందికి చెందిన రక్త శ్యాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని టీ హబ్‌కు పంపించారు.